www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 4 జనవరి 2024
5
చిత్తూరు



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నగరపాలక పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన కనీస సౌకర్యాలు ఉండాలని నగర కమిషనర్, ఏఈఆర్వో డాక్టర్ జె.అరుణ చెప్పారు. బుధవారం కమిషనర్ ఎం.బండపల్లి ప్రాథమిక పాఠశాలలోని 51వ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో నీటిసరఫరా, విద్యుదీకరణ, మరుగుదొడ్లు, రాంపుల నిర్మాణం, ఫర్నిచర్ సౌకర్యాలను పరిశీలించారు. నగరపాలక పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫోటోలతో సహా అందుబాటులో ఉన్న, లేని సౌకర్యాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, సీఎంఎం గోపి, బిఎల్వోలు పాల్గొన్నారు.



సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజును అరెస్టు చేస్తున్న పోలీసులు

దద్దరిల్లిన కలెక్టరేట్

- కట్టలు తెంచుకున్న అంగన్వాడీల ఆగ్రహం
- గృహనిర్భందాలు, నోటీసులు
- జాతీయ రహదారిపై రాస్తారోకో
- నేతల అరెస్టు
- పలువురికి గాయాలు



(ఎస్ఆర్‌పురం)చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న అంగన్వాడీలు





సిఐటియు నాయకుల అరెస్టు





కలెక్టరేట్‌లోకి వెళుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

22 రోజుల పాటు శాంతియుతంగా ఆందోళన చేసిన అంగన్వాడీలు తమ సమస్యలపై ప్రభుత్వం ఏమాత్రం సానుకూలంగా స్పందించకపోవడంతో బుధవారం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడిని భగ్నం చేసేలా పోలీసులు అంగన్వాడి, ట్రేడ్ యూనియన్ నేతల ముందస్తు అరెస్టులకు పూనుకున్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు సృజనితో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు అంగన్వాడీ యూనియన్ నేతలను గృహనిర్భదం చేశారు.

పోలీసుల నిర్భాందాలను అధిగమించి భారీసంఖ్యలో అంగన్వాడీలు చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ ఎదుట వేలూరు - చిత్తూరు జాతీయ రహదారితో పాటు కలెక్టరేట్‌కు వెళ్ళే రహదార్లపై పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి వచ్చిపోయే ఆటోలు, బస్సులు ఇతర ప్రయివేటు వాహనాలను తనిఖీ చేస్తూ అంగన్వాడీలు అని అనుమానం వచ్చిన వారినల్లా కిందకు దింపి వెనక్కు పంపేశారు. ఈక్రమంలో అంగన్వాడీలు కాని మహిళలను కూడా కలెక్టరేట్‌కు ఆమడదూరంలో దింపేశారు. పోలీసుల నిర్భందాలను దాటుకొని వేలాది మంది అంగన్వాడీలు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు బైటాయించారు. ఇచ్చిన హామీ ప్రకారం జీతాలు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు సమ్మెను విరమించేంది లేదని హెచ్చరించారు. అంగన్వాడీల పోరాటానికి సిఐటియు రాష్ట్ర నాయకులు నరసింహారావు, జిల్లా నాయకులు వాడ గంగరాజు, సురేంద్రన్, ఓబుల్‌రాజు, గిరధర్‌గుప్త, భూవనేశ్వరి మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీలు 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం జీతాల పెంపు, గ్రాట్యూటీ అమలుపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. మూడు దఫాలు చర్చలు జరిపిన ప్రభుత్వం ప్రధాన డిమాండ్లపై ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో సమ్మెను కొనసాగించడంతో పాటు కలెక్టరేట్‌ను ముట్టడించాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల జీతాలు గ్రాట్యూటీ విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు షకిల, పద్మ, మమత, ప్రభావతిలు అంగన్వాడీ సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కలెక్టరేట్‌కు చొచ్చుకుపోయిన అంగన్వాడీలు

కలెక్టరేట్ ఎదుట బారికేడ్లు ఏర్పాటుతోపాటు పోలీసులు భారీ సంఖ్యలో ప్రధాన ద్వారం ఎదుట గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు, అంగన్వాడీల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట చోటు చేసుకుంది. ఈ తోపులాటలో కొందరు అంగన్వాడీలు గాయపడ్డారు. ఒక దశలో పోలీసుల బారికేడ్లను తోసుకొని అంగన్వాడీలు కలెక్టరేట్‌లోకి ప్రవేశించారు. వంద మందికి పైగా కలెక్టరేట్‌లోకి దూసుకుపోయిన అంగన్వాడీలను అదుపు చేసేందుకు పోలీసులు నానాతంటాలు పడ్డారు.

అంగన్వాడీ, ట్రేడ్ యూనియన్ నేతల అరెస్టు

నిర్భాందాలు, తోపులాట మధ్య సాగిన అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడిలో పోలీసులు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు వాడ గంగరాజు నాయకులు సురేంద్రన్, ఓబుల్‌రాజు, గిరిధర్ గుప్తా, భూవనేశ్వరి, ప్రభావతి, మమత, రమాదేవిలతో పాటు 50 మంది అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలను అదుపులోకి తీసుకోని పోలీస్ వాహనాల్లో టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టుల సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు వాడ గంగరాజు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పద్మ, షకిలతో పాటు పలువురు అంగన్వాడీలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరంతా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు.

డిఆర్ఒ హామీ

కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్వాడీల వద్దకు జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ వచ్చి అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతమని హామీ ఇచ్చారు. అంగన్వాడీలు చేస్తున్న సేవలు తనకు తెలిసినవేనని అంగన్వాడీల పోరాటం న్యాయమైనదని అన్నారు. జీతాల పెంపు, గ్రాట్యూటీ అమలు ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుపోనున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా అంగన్వాడీ యూనియన్ నేతలు తమ సమస్యలను డిఆర్ఒ దృష్టికి తీసుకొచ్చారు.

ఎస్ఆర్ పురం: చిత్తూరు కలెక్టరేట్ ముట్టడికి నగిరి, నింద్ర, పుత్తూరు, కార్వేటినగరం, పచ్చికాపల్లం, వెదురుకుప్పం నుంచి బయలుదేరిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి ఎస్ఆర్.పురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బుధవారం మండలంలోని కొత్తపల్లిమిట్ట వద్దగల దీపికా కళ్యాణ మండపం వద్ద అంగన్వాడీలు చిత్తూరుకు వెళ్తుతున్న బస్సును అపి అడ్డుకున్నారు. దీంతో వారు చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారిపై బైటాయించి నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.



అంగన్వాడీలతో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

పర్మినెంట్ చేసే వరకు సమ్మె విరమించేది లేదు

నగర పాలక సంస్థ ఎదుటు పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు, తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా సమ్మె కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను సమస్యలను పరిష్కరించాలని సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ సలహాదారు కే.మణి, నగర కార్యదర్శి దాసరి చంద్ర, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రమాదేవి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు, మంత్రికి తెలియజేసినప్పటికీ సమస్యను పరిష్కరించకపోగా సమ్మెను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప సమస్యను సానుకూలంగా పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వాసు, జయశంకర్, సురేష్, వినాయక, ఈశ్వర్, సుగుణ, సుబ్రహ్మణ్యం, సుకన్య, శోభన్ బాబు, రమణి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

డ్రైవర్లుగా మారిన శానిటరీ ఇన్స్పెక్టర్లు



సమ్మె నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు తనిఖీ చేస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయా పనులు చేయించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ బుధవారం ఉదయం నగరంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ వాహనాల షెడ్డును పరిశీలించిన కమిషనర్ చెత్త తరలించే వాహనాలపై అధికారులతో చర్చించారు. చెత్త తరలించే వాహనాలకు సరిపడా డ్రైవర్లను సమకూర్చాలని తెలిపారు. ఇందుకోసం డ్రైవింగ్ అర్హతలున్న డ్వాక్రా మహిళల భర్తలను డ్రైవర్లుగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. బుధవారం ఉదయం శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం చెత్త తరలించే వాహనాలకు డ్రైవర్లుగా వ్యవహరించారు. మరో ఇన్చార్జి ఇన్స్పెక్టర్ నరసింహ లోడర్ అవతారం ఎత్తారు. అనంతరం కమిషనర్ కట్టమంచి పరిధిలో లాయర్స్ కాలనీ, రెడ్డిఅండ్‌రెడ్డి కాలనీలో పారిశుధ్య పనులను పరిశీలించారు. నగరంలో ఎక్కడా వ్యర్థాలు ఉండరాదని, నిర్దేశించుకున్న ప్రత్యామ్నాయ ప్రణాళిక ద్వారా అందుబాటులో ఉన్న రెగ్యులర్ వర్కర్లతో పారిశుధ్య నిర్వహణ పనులు చేయించాలన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు నగర ప్రజలు తమవంతుగా సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్జీవో సంఘాలు తమవంతు సహకారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం పాల్గొన్నారు.

రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం..

12 గంటల ధర్నాలో యుటిఎఫ్ నేతల హెచ్చరిక



వంటావార్పుతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించకుంటే జగన్ ప్రభుత్వానికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని యుటిఎఫ్ నేతలు జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు స్థానిక కట్టమంచి చెరువు వివేకానంద విగ్రహం ఎదుట యుటిఎఫ్ ఆధర్యంలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యుటిఎఫ్ నాయకులు రఘుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జివి.రమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర నాయుడు ఎన్. మణిగండన్, మాట్లాడుతూ 'మేము అడుగుతున్న సొమ్ము బడ్జెట్ సొమ్ము కాదు.. మా సొంత సొమ్ము.. మా సొమ్ముపై ఎవరి పెత్తనం అంగీకరించం.. సంవత్సరాలు తరబడి బకాయిలా... రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి మా బకాయిలకు ఏమి సంబంధం లేదు. మా డబ్బు ఎప్పుడు ఇస్తారో' చెప్పాలన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో సకాలంలో డిఏలు, మెరుగైన పిఆర్‌సి, ప్రతి సంవత్సరం జనవరిలో డీఎస్సీ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ రెగ్యులేషన్, నిర్బంధాలు ఉద్యోగులపై ఉండవని, స్నేహపూరిత వాతావరణంలో ఈ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తుందని బైబిల్, ఖురాన్, భగవద్గీత ప్రజలనే కాదు... దేవుళ్ళను మోసం చేయడమే అవుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తనకు తాను మేధావిగా ప్రకటించుకున్న జయప్రకాష్ నారాయణ పాతపెన్షన్ ఇస్తే ఆర్థిక పరిస్థితి తీవ్రసంక్షోభంలో పడుతుందని చెప్తున్నారని, గత పది సంవత్సరాలుగా 15లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ల పన్ను రాయితీ ఇవ్వటం ద్వారా ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం కాదా అని ప్రశ్నించారు. మీరు ప్రజల పక్షాన కార్పొరేట్లు పక్షాన స్పష్టం చేయాలని, మీ ముసుకు తొలగించాలని, లేకుంటే మేము తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పిఆర్.మునిరత్నం, రెహానా బేగం, ప్రసన్న కుమార్, రఘుపతి రెడ్డి, దీనావతి, ఎస్‌పి బాషా, సీపీ ప్రకాష్, జగన్ మోహన్‌రెడ్డి, కష్ణమూర్తి రెడ్డెప్ప నాయుడు, దక్షిణా మూర్తి, ఈశ్వర్ మహేంద్ర, డి.ఏకాంబరం, సరిత, పంటపల్లి సురేష్, గణేష్ కుమార్, పిసి బాబు, ఎంవి రమణ, శశి కుమార్, మోహన్, శేఖర్ పాల్గొన్నారు.



సమస్యలపై ధర్నాలో పాల్గొన్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

కంటి చూపునిస్తే ప్రపంచాన్ని ఇచ్చినట్లే: ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి: కంటి చూపు పోతే ప్రపంచం వారికి చీకటై పోతుందని అలాంటిది వారికి కంటి చూపునిస్తే ప్రపంచాన్నే వారికి ఇచ్చినట్లని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం తన నివాసకార్యాలయం వద్ద మెగా ఉచిత కంటివైద్య శిబిరాన్ని, మొబైల్ ఐ సర్జికల్ యూనిట్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లడానికి తోడు లేకపోవడం, ఖర్చు భరించి వెళ్లలేక పోవడం ఇలాంటి సమస్యల కారణంగా పలువురు కంటి వ్యాధులు ఉన్నా చికిత్స చేసుకోలేకపోతున్నారని అన్నారు. అలాంటి వారికి నియోజకవర్గంలోనే వారికి అందుబాటులో వారి చెంతకే అత్యున్నత వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతిరోజు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇలా 8 రోజుల పాటు జరుగుతుందన్నారు. ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి వారికి తగిన మందులు ఇస్తారని అది వైద్యులు చెప్పే సూచనల ప్రకారం వాడుతూ వస్తే ఇక్కడే మొబైల్ సర్జికల్ యూనిట్‌లో ఆపరేషన్ చేసి రెండు గంటల తరువాత ఇంటికి పంపుతారన్నారు. ఇంత పెద్దఎత్తున నిర్వహించే మెగా వైద్యశిబిరాన్ని వినియోగించుకునే అవకాశాన్ని కంటి సంబంధిత సమస్యలున్నవారు వాడుకునేలా చెయ్యాలన్నారు. ఖర్చులు భరించి సేవచేసేవారికన్నా అది పరులకు చెప్పి సేవలందుకునేలా చేసేవారికే పుణ్యం దక్కుతుందన్నారు. పేదప్రజలకు సేవచేయాలన్న సంకల్పమే ఈ కార్యక్రమం చేపట్టడానికి కారణమని ప్రతిగా వారు నిండుమనసుతో ఆశీర్వదిస్తే చాలన్నారు. ఆమె కూడా వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శంకరనేత్రాలయ కంటి వైద్య శిబిరం నగరి పట్టణంలో నేడు రెండోసారి జరుపుతున్నామంటే అది మంత్రి పట్టువదలని చొరవతోనే అని శంకరనేత్రాలయ ప్రతినిధి అరుళ్‌కుమార్ అన్నారు. పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, నింద్ర ఎంపీపీ దీప, శంకరనేత్రాలయ జిల్లా ఇన్‌చార్జి అర్పిత, సిబ్బంది, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



22న ఓటర్ల జాబితా ప్రకటన

ఈవీఎంలపై అవగాహన: డిఆర్ఓ



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ రాజశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్‌లకు సంబంధించి 22న పబ్లికేషన్ ఉంటుందని, రానున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. బుధవారం డిఆర్ఓ ఛాంబర్ వద్ద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందని దానికి సంబంధించి 22న పబ్లికేషన్ ఉంటుందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు మార్పులు చేర్పుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అది ప్రాముఖ్యమైనదని ఓటు విలువ తెలియజేసి పోలింగ్ శాతం పెంచేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారని 25న ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిజెపి నుంచి అట్లూరి శ్రీనివాసులు, ఆప్ పార్టీ నుంచి లోకేష్, కాంగ్రెస్ నుంచి పరదేశి, సూపరింటెండెంట్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ వేగవంతం : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఫ్రీ హోల్డ్ రైట్స్ వివరాలు పూర్తిచేయాలని ఈకేవైసి పూర్తి చేయాలని, రీసర్వే పనులు వేగవంతం చేయాలని ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సకాలంలో పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌ను డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, డిఎస్ఓ, ఐసిడిఎస్, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిటిలు, విఆర్ఓలతో సివిల్‌సప్లై, ఫ్రీ హోల్డ్ రైట్స్, రీసర్వే, అసైన్‌మెంట్, ఎన్నికలు రీసర్వేకి సంబంధించి నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సిన వస్తువులు వెంటనే సరఫరా చేయాలని, ఎండియూ వాహనాల ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ వేగవంతం చేయాలని, తప్పనిసరిగా వాలంటీర్ లెవెల్‌లో అప్‌డేట్ చేయడంతో పాటు పోటోలు పంపాలన్నారు. ఫ్రీ హెూల్డ్ రైట్స్‌కు సంబందించి ఇంకా విఆర్ఒ స్థాయిలో పెండింగ్‌లో వున్న మండలాలను కారణాలను ఆడుగుతూ ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 12లోగా క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి స్థాయిలో పరిశీలించి అప్ డేట్ చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలలో నిర్ణయించబడిన రూములలో ప్రస్తుతం ఎటువంటి అభివద్ధి పనులు చేపట్టకుండా చూడాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పనులలో నిర్లక్ష్యం లేకుండా సకాలంలో నివేదికలు ఇవ్వాలని అన్నారు. అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈవిఎంలలో ఎక్కువ మంది పాల్గొనేటట్లు చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి వివిధ స్థాయిలలో అధికారుల నియామకాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియమించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రీసర్వే పనులు వేగవంతంగా చేయాలని క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పారదర్శకంగా చేయలని, ఇచ్చిన కాలపరిమితి మేరకు పనులను పూర్తి చేయాలన్నారు. స్టోన్ ప్లాంటేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులు పొందాలని కార్మిక శాఖ జిల్లా ఇంచార్జి అధికారి కె.ఓంకార్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు, తాఫీ పని వారు, తవ్వకం, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పెయింటర్, టైల్స్ పనివారు, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక, సున్నం బట్టీలు, రిగ్గార్లు, క్వారీ కార్మికులు, బావులు తవ్వడం, పూడిక తీయడం, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామి కార్మికులు మొదలైన వారు తప్పనిసరిగా భవననిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించే గుర్తింపు కార్డులు పొందాలని తెలిపారు. గుర్తింపు కార్డు కలిగి ఉండటం వల్ల కార్మికశాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలు పొందవచునని తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన భవన, ఇతర నిర్మాణ కార్మికులు అర్హులలని, చలాన్ ద్వారా 5 సంవంత్సరాలకు ఒకేసారి 110 రూపాయలు చెల్లించి సంబందిత లేబర్ ఆఫీసరుకు అందజేసి గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు. చిత్తూరు, పూతలపట్టు, పెనుమూరు, వెదురుకుప్పం మండలాలకు చెందిన వారు చిత్తూరు, సర్కిల్.1 కార్మిక అధికారి, ఫోన్.94925 55223, గుడిపాల, బంగారుపాలెం, జీడీ నెల్లూరు మండలాలకు చెందిన వారు చిత్తూర్ సర్కిల్.2 కార్మిక అధికారి ఫోన్.94925 55224, కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, వి.కోట మండల కార్మికులు కర్మిక అధికారి, ఫోన్.949255 5227, నగరి పరిసర మండలాలకు చెందిన వారు పుత్తూరు కార్మిక అధికారి ఫోన్.94925 5528, ఇరాల పరిసర మండలాలకు చెందిన వారు కార్మిక అధికారి, పీలేరు, ఫోన్.94925 55229ద్వారా గుర్తింపు కార్డులు పొందవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

'జగనన్న సురక్ష' తో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదల పాలిట వరం లాంటిదని, ఈ వైద్యశిబిరాల ద్వారా మెరుగైన వైద్యం ప్రజలకు అందుతోందని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. బుధవారం నగరపాలక పరిధిలో 11వ వార్డు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ వైద్యశిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నగరపాలక పరిధిలో 11వ వార్డు సచివాలయం, 31వ వార్డు సచివాలయం పరిధిలో పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్యశిబిరాలు జరిగాయి. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల ద్వారా కార్పొరేట్‌స్థాయి వైద్యసేవలు సామాన్యులకు అందుబాటులోకి వచ్చిందన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించి, పలువురికి మందులు, జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి, సహాయ కమిషనర్ గోవర్ధన్ సీఎంఎం గోపి, కార్పొరేటర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఒక దళితుడికైనా సాయం చేశారా..?

విలేకర్ల సమావేశంలో టీడీపీ నేతలు

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అధికారం చేపట్టినప్పటి నుంచి ఆయన చేతులతో ఒక దళితునికైనా ఆర్థిక సాయం చేశారని నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి మోహన్ మురళి ప్రశ్నించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ నియోజకవర్గ పరిధిలో దళిత కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు అక్కడ ఉన్న పేదదళితులకు ఆర్థిక సహాయం చేయడం పట్ల నారాయణస్వామి వ్యంగంగా మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. 10 ఏళ్ళల్లో ఏనాడు నారాయణస్వామి చేతులతో పేదళితులు ఎవరికి సహాయం చేసింది లేదు కానీ, సహాయం చేసిన డాక్టర్ థామస్‌ను విమర్శించడంపై ఆయన విజ్ఞత ఏంటో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు వెంకటేష్, పార్లమెంట్ టిడిపి వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కోదండరెడ్డి, దళితనేతలు శివప్రసాద్, ప్రకాష్, అరుల్, బుజ్జి, సుబ్రమ్మణ్యం, దాము పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన మండల సర్పంచులు



ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని టిడిపి సర్పంచులు బుధవారం విజయవాడ అమరావతిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా స్థానికంగా ఉన్న పంచాయతీ సమస్యలను ఆయన దష్టికి తీసుకువెళ్లారు. పంచాయతీలలో నిధులు లేకపోవడంతో అభివద్ధి పనులు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని అభివద్ధి కార్యక్రమాలు చేద్దామని అంతవరకు పార్టీ బలోపేతానికి పనిచేయాలని వారికి సూచించారు. ఈసందర్భంగా అగరం సర్పంచ్ గోపాల్, చీకటిపల్లి సర్పంచ్ నారాయణ, శెట్టిపల్లి సర్పంచ్ ఎల్లప్ప, కొడతనపల్లి సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనం పలుకుతున్నారని పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ మురళీమోహన్ అన్నారు బుధవారం మండలంలోని మొగలివారిపల్లి పంచాయతీ గ్రామాల్లో రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం గ్యారెంటీ కార్యక్రమం మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంరద్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పథకాలను అమలు చేసి తీరుతుందని తెలిపారు. మండల ప్రధానకార్యదర్శి జనార్ధన్ గౌడ, హేమచంద్ర నాయుడు, భాష్యం వంశీ చౌదరి, మంజు, సుబ్రహ్మణ్యం, శివ పాల్గొన్నారు.

యాదమరి: బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బోధగుట్టపల్లి గ్రామంలో వరి నాట్లు వేస్తున్న మహిళలకు టిడిపి మేనిఫెస్టోలోని పథకాల గురించి టిడిపి మహిళా అధ్యక్షురాలు చిత్రానాయుడు వివరించారు. అనంతరం ఆమె మహిళలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గెలిపించడమే లక్ష్యమని, నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

వైసిపిలోకి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సరళ మేరీ ఎపిఎస్ఆర్ ఆర్‌టిసి వైఎస్ ఛైర్మెన్ విజయానందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం స్థానిక జానకారపల్లిలో నిర్వహించిన సమావేశంలో పలువురు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా విజయానందరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఇతర పార్టీల నుండీ తమ పార్టీలోకి వలసలు పెరిగాయని అన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధిద్దాం..



పలమనేరులో..



కార్వేటినగరంలో..

ప్రజాశక్తి- కార్వేటినగరం: మహిళల విద్యకోసం తొలుత ఉద్యమాలు చేసిన సావిత్రిబాయి పూలే ప్రతి మహిళకు ఆదర్శమని డిఎంపురం హెచ్.ఎం కేశవులు పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలి తరంలో మహిళా విద్యా, సాధికారత కొరకు సావిత్రి బాయి పూలే చేసిన కృషిని, ఎదుర్కొన్న సవాళ్ళను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, సుమతిలను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సుబ్రమణ్యంరెడ్డి, వెంకట రమణయ్య, ఢిల్లీబాబు, చిన్నయ్య చెట్టి, రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

రామకుప్పం: రామకుప్పంలో తెలుగు యువత ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమర్నాథ్‌శెట్టి, హుసేన్, ఆధిల్, ప్రవీణ్, చాన్‌బాష, అవినాష్, సతీష్ కుమార్, నాగరాజు, పవన్, లోకేష్, నారాయణ పాల్గొన్నారు.

చౌడేపల్లి: స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఈఓ తిరుమలమ్మ, కేశవరెడ్డి, ఉపాధ్యాయులు అరుణకుమారి, విజయలక్ష్మి, భారతి, పరిమళా, పూర్ణిమ, సుమిత్ర, కవిత, కళ్యాణి పాల్గొన్నారు.

పలమనేరు: బిసి సంఘం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్‌లో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు తమ వృత్తిలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తున్న 15మంది మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. డాక్టర్ శారద, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరభద్ర గౌడు, పాపయ్య, ఉపాధ్యాయులు మునెప్ప మొదలియార్, గిరిధరమూర్తి, సుదర్శనాచారి, గురుమూర్తి, కుమార్, భాస్కర్, లక్ష్మినారాయణ, శంకర్, హరి, షణ్ముగం పాల్గొన్నారు.

గంగవరం: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయినగర్‌లోని సాయిశ్రీ చైతన్య కళాశాలలో అధ్యాపకులు విద్యార్థుల మధ్య జిల్లా ఓబిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సాయి శ్రీ చైతన్య కళాశాల నిర్వాహకులు ప్రమోద్, బీసీ ఉద్యోగ సంఘ నాయకులు వెంకట కష్ణయ్య, రాజశేఖర్, మునిరాజులు, ఎండిహెచ్ ఫౌండేషన్ చైర్మన్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నగరి: సావిత్రిభాయ్ పూలే 193వ జయంతి సందర్భంగా మున్సిపల్ పరిధి చింతలపట్టెడ వినాయకపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయ్ వేషధారణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వచ్చి అందరినీ అలరించారు. ఎంఈవో శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రీభాయ్ పూలే ఈ సమాజానికి చేసిన సేవలో, ఉపాధ్యాయినిగా సాధించిన విజయాలు, సంఘసంస్కరణలను వివరించారు.

సోమల: సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.

పెద్దపంజాణి: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మండల వ్యాప్తంగా బుధవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నాగిరెడ్డిపల్లి, ముత్తుకూరు పాఠశాలలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి, ఎస్‌టియు కార్యదర్శి నారాయణస్వామి, ఉపాధ్యాయులు మీనాక్షి, వాణి, గంగాధర్, ఆంజప్ప, మాధవన్, రాజేష్ గురుప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మహిళా ఉపాధ్యాయులను గౌరవించడం మన బాధ్యతని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అరుణ శివప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. యాదమరి మండలం కె.గొల్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత మహిళా ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి, చీరలను బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, సంజీవి, పిల్లారప్ప, సంపంగి, మోహన్‌రెడ్డి, ధనశేఖర్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి- చౌడేపల్లి: సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాటించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్సి భవనం వద్ద ఎస్ఎస్ సిబ్బంది తలపెట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఎస్ఎస్ఏలో ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారిని క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న ఎస్ఎస్సికి రూ.15116లు ఆర్థిక సాయం చేశారు. యుటిఎఫ్ మాజీ మండలాధ్యక్షుడు సహదేవయ్య, ఎస్ఎస్సి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మెకు సంఘీభావంగా మద్దతు తెలియజేస్తూ ఎస్ఆర్ పురం యుటిఎఫ్, ఎస్‌టియు, ఏపీటీఎఫ్ యూనియన్లు, ఉపాధ్యాయ బందం బుధవారం ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వెంటనే రేగులైజేషన్ చేయాలని, పెండ్డింగ్‌లో ఉన్న వేతనాలును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా రూ.20వేలే ఆర్థిక సాయం చేశారు.



పూతలపట్టు నుంచి పోటీకి సిద్ధం: కోడిగుట్ట వెంకటేష్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి సిఫార్సు చేయించి తనకు పూతలపట్టు శాసనసభ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించాలని చిత్తూరు నగరం కోడిగుట్టకు చెందిన వెంకటేష్ రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. ఈమేరకు ఆయన బుధవారం మధ్యాహ్నం తిరుపతి నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజుతో కలిసి మంత్రి పెద్దిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మంత్రితో మాట్లాడుతూ మాదిగ సామాజికవర్గానికి చెందిన తాను 1989 నుంచి 2011వ సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీకి, తదనంతరం ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి నిస్వార్ధంగా సేవలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చిత్తూరు నగర పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తూ దళితుల ఓట్లను కాంగ్రెస్ పార్టీకి పోల్ అయ్యేలా పనిచేసిన అపార అనుభవం ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మాల సామాజిక వర్గానికి మాత్రమే ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తున్నారని, ఈ దఫా ఎన్నికల్లో మాదిగ సామాజికవర్గం కోటా కింద తనకు పూతలపట్టు అసెంబ్లీ వైఎస్ఆర్‌సిపి టికెట్‌ను ఇప్పిస్తే తప్పక గెలిచి చూపుతానని వెంకటేష్ మంత్రికి తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదరాజులు మాదిగ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా బుధవారం సాయంత్రం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని విజయవాడలోని ఆయన గెస్ట్ హౌస్‌లో కలిసిన వెంకటేష్, దాసరి సువర్ణరాజు పూతలపట్టు వైఎస్ఆర్‌సిపి టికెట్ విషయంగా చర్చించారు.

మండలంలో 1565 గృహ నిర్మాణాలు పూర్తి

హౌసింగ్ ఈఈ రమేష్ రెడ్డి

ప్రజాశక్తి- సోమల: మండలంలో 2094 గహాలు హౌసింగ్‌శాఖ ద్వారా మంజూరు కాగా వీటిలో1565 గహాలు నిర్మాణాలు పూర్తిచేసుకున్నాయని హౌసింగ్ ఈఈ రమేష్ రెడ్డి తెలిపారు. బుధవారం హౌసింగ్ కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించి అనంతరం మండలంలోని పలు లేఅవుట్లను సిమెంట్ గోడౌన్‌ను తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 3,4 తేదీలలో మెగా స్టేజ్ అప్డేట్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈకార్యక్రమంలో జగనన్న లేఅవుట్లలోను, లబ్ధిదారులు సొంత స్థలాలలో నిర్మించుకుంటున్న గహాలలో నిర్మాణ స్థాయిని పరిశీలించి బేస్మెంట్ వరకు కట్టి ఆ తర్వాత నిర్మాణాలను నిలిపివేసిన వారి పట్టా రద్దు చేసి ఆర్ఆర్ యాక్టివ్ కింద రికవరీ చేసి అర్హులైన మరొక లబ్ధిదారులకు అందించేందుకు డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఉద్దేశంతో నిరుపేదలైన ఇండ్లు లేనివారికి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణాల కోసం యూనిట్ కాస్ట్ ఒక లక్ష 92,000 మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టమని చెబితే కొంత మంది బేస్మెంట్ వరకు కట్టి ఆతర్వాత పనులు చేయకుండా నిలిపివేసిన వారిపట్ల కఠినంగా ప్రవర్తించేందుకు ఈవిధంగా స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఇందులో హౌసింగ్ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనిఖీలు నిర్వహించి నిర్మాణాలను పరిశీలించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- యాదమరి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యాశాఖ అధికారి ప్రసాద్, పాఠశాల హెచ్ఎం గిరిరాజా ఆధ్వర్యంలో 'ఆడపిల్లలను రక్షించండి' అనే అశంపై చిత్రలేఖనం పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. పోటీల్లో ప్రథమ బహుమతి ఎం.చరణ్ 9వ తరగతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి వి.లోకేష్ 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కే.గొల్లపల్లి, తతీయ బహుమతి ఎన్.సోమశేఖర్ 9వ తరగతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డీకే చెరువు విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమం పాఠశాల ఆర్ట్ మాస్టర్ కే దామోదరాచారి పర్యవేక్షణలో జరిగింది. ఉపాధ్యాయులు కష్ణారెడ్డి, మధు, జగన్నాథరెడ్డి, లక్ష్మీప్రసాద్, వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని సమావేశ మందిరంలో 4వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు మండలంలో నూతన పింఛనుదారులకు, హెచ్చింపు కాబడిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పింఛన్లు పంపిణీ ప్రజాప్రతినిధులు, జేఏసీ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి తప్పక అందరూ హాజరు కావాలని తెలిపారు.


197 నూతన పింఛన్లు : ఎంపిడిఓ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: 197 నూతన పింఛన్లు మంజూరయ్యాయని ఇన్చార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.మండలంలో వృద్ధ్యాప్య, వితంతువు, వికలాంగులు పింఛన్లు 197 మంజూరయ్యాయని, వీటిని 5వ తేదీ పంపిణీ చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండోదశ చేపడుతున్నట్టు తెలిపారు.

వైసిపి ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదు

నియోజకవర్గ ఇన్చార్జ్ మురళీమోహన్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వైసిపి ప్రభుత్వం 85శాతం మామీలను నెరవేర్చలేదని పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ మురళీమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని జయంతి గ్రామంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో 730 హామీలను ఇచ్చారని అందులో 109 మాత్రమే అమలు చేశారని, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోవు ఎన్నికల్లో పోటీ చేయనని ప్రతిజ్ఞ కూడా అన్నారు. ప్రస్తుతం ఇచ్చిన హామీలలో 15శాతం హామీలను అమలు చేశారని అన్నారు. మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు హేమచంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి అరుణాచలం చేతుల మీదుగా యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను యుటిఎఫ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దీనావతి రాఘవ నాయుడు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సమైక్యంగా అనేక పోరాటాలతో సమస్యలను పరిష్కరించుకున్నాయని, రాబోవు కాలంలో కూడా ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ముందుకెళ్తామని తెలిపారు. మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మహాలక్ష్మి, జిల్లా కౌన్సిలర్ పల్లవి, సహఅధ్యక్షురాలు సాధన, కుమార్, రాజేంద్ర, తాతయ్య, అనురాధ పాల్గొన్నారు.


నంజంపేట ప్రాథమిక పాఠశాలలో

సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నంజంపేట ప్రాథమిక పాఠశాలలో సామాజిక తనిఖీ బందం మధ్యాహ్నం భోజనాన్ని, సర్వశిక్ష అభియాన్ క్రింద చేపట్టిన పనులను పరిశీలించి నివేదికలను సిద్ధం చేశారు. సామాజిక తనిఖీ బందం డిఆర్పి నాగరాజు తనిఖీలను నిర్వహించి మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం వండుతున్నారా నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా ప్రమాణాలను ఏవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు అన్న వివరాలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా మండలంలో ఎంపిక చేసిన మరొక మూడు పాఠశాలలను కూడా తనిఖీ నిర్వహిస్తున్నట్లు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సామాజిక తనిఖీ బందం సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్కడ చూసినా సమస్యల వెల్లువ

నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ధ్వజం



ప్రజాశక్తి- నగరి: ఎక్కడ చూసినా ప్రజలు అవస్థలు పడుతున్నారని, వైసీపీ పాలనలో నగరి నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ధ్వజమెత్తారు. బుధవారం నగరి మున్సిపాలిటీ 1వ వార్డు, 2వ వార్డు మీకోసం మీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో ఏ వీధి చూసినా, ఏ గ్రామం చూసినా సమస్యల వలయంలో చుట్టుకుని ఉన్నాయని, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. నగరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 2వ వార్డు నగరిపేట, రాజీవ్ నగర్, కాకవేడులలో గాలి భానుప్రకాష్ ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ.. నియోజకవర్గానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, రోడ్లు, కాలువలు లేక ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారని తెలియజేశారు. నగరి నియోజకవర్గ అభివద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని, ప్రజల కష్టాలు తీరాలంటే, యువతకు ఉద్యోగాలు రావాలంటే సైకిల్ ప్రభుత్వం రావాలని, తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ పథకాలైన సూపర్ సిక్స్ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు.

'ఆడుదాం.. ఆంధ్రా' క్రీడా పోటీలు

ప్రజాశక్తి- పెద్దపంజాణి: క్రీడలు వలన మానసికోల్లాసంతో పాటు శరీరం దృఢత్వం పెరుగుతుందని సర్పంచ్ రవికుమార్, మాజీ ఎంపిటిసి ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొళత్తూరు, పెద్దారికుంట పంచాయతీల్లో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కబడ్డీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆటలు పోటీల్లో ఆయా పంచాయతీల్లోని బాలబాలికలు పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దారికుంట పంచాయతీలో సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలబాలికల నైపుణ్యాలను తెలుసుకునేందుకు ఈ ఆటలుపోటీలు ఉపయోగపడతాయని మాజీ ఎంపిటిసి ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఎంపీటీసీలు గురునాథ్, ఆదెమ్మ మార్కొండయ్య, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపల్లి: మండలంలోని కుప్పిగానిపల్లి పంచాయతీలో ఎంపిడిఓ, విస్తరణాధికారి, కార్యదర్శులు కెవై. శివకుమార్, ఆర్.అశోక్‌ల ఆధ్వర్యంలో క్రీడాకారులకు బాడ్మింటన్, ఖోఖో పోటీలను మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించారు.

టిడిపిలోకి ముస్లిములు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగన్ ప్రభుత్వం ముస్లింలకు చేస్తున్న అన్యాయం, ఆరాచకాలతో టిడిపిలో పెద్దసంఖ్యలో చేరేందుకు మొగ్గు చూపుతున్నట్లు టిడిపి ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు నౌషాద్ నాయకులు మున్నా, జాఫర్‌లు బుధవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ముస్లిం మైనార్టీలు కూడా తొందరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నారు. జగన్ ప్రభుత్వం పతనం ఖాయమన్నారు. ముస్లిం మైనార్టీ లందరూ రాబోయే 2024లో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతూ ఈ అరాచకపాలన తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో 3,937 మందికి కొత్త పింఛన్లు: జెసి



వైఎస్ఆర్ పెన్షన్ కానుక పోస్టర్లును ఆవిష్కరిస్తున్న జేసి



నగరిలో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లాలో 2024 జనవరి నెల నుండి 276008 మందికి రూ.3 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రంగరాయ వైద్యకళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచిన రూ.3వేలు లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ అముదా, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, పిడి డీఆర్డీఏ కె.తులసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈనెల నుండి అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు వైయస్సార్ పింఛన్ కానుక రూ.2750 నుండి రూ.3వేలకు పెంపును రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను రూ.3వేలను ప్రతి నెలా ఒకటిన ఉదయమే 6గంటల కల్లా లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి వాలంటర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిత్తూరు జిల్లాకు సంబంధించి 276008 మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.80.90కోట్ల మెగాచెక్‌ను లబ్దిదారులకు అందచేశారు.

నగరి: మబ్బులు వచ్చి సూర్యుడు అయినా లేట్‌గా వస్తారేమో కానీ, సూర్యుని కంటే ముందుగానే జగనన్న పంపిన పెన్షన్ మీ ఇంటి తలుపు తడుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. పెన్షన్లు పెంచి రూ.3 వేలు ఇస్తుండటాన్ని పురస్కరించుకొని బుధవారం నగరి మున్సిపల్ పరిధి బస్టాండు ప్రాంగణంలో మున్సిపాలిటీకి సంబంధిత పెన్షన్ల పంపిణీని, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో రూరల్ మండల పెన్షన్ పంపిణీని ఆమె ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, నగరి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఏడీ మురళి, రూరల్ మండల స్పెషల్ ఆఫీసర్ వెటర్నరీ ఏడీ వాసు, డిఎల్ డివో బాబు పాల్గొన్నారు

వీకోట: పేద ప్రజల అభివద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా చెప్పిన మాటప్రకారం రూ.3వేలకు పింఛన్ పెంచి ఆ సొమ్ము లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో టిడిపి పాలనలో చెప్పే మాటలకు చేతలకు పొంతన ఉండేది కాదని, తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. మండలంలో జగనన్న ప్రభుత్వం సుమారు 11,569 పింఛన్లకు గాను రూ.3.50 కోట్లు చెల్లిస్తోందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరలా పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ యువరాజ్, జెడ్‌పి సాంఘిక సంక్షేమ సలహాలు సభ్యులు అమర్నాథ్, శ్రీనివాసులు, గౌస్, రాష్ట్ర వైసిపి కార్యదర్శి పిఎన్.నాగరాజు, వైస్ ఎంపిపిలు తమీమ్ ఖాన్, లక్ష్మణ్‌రెడ్డి, తహశీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీవో మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హతే ప్రామాణికంగా, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇప్పటివరకూ ప్రతినెలా ఇచ్చే రూ.2.750 పెన్షన్ మొత్తాన్ని ఈనెల 1వ తేదీ నుంచి రూ.3వేలకు పెంచడం జరిగిందన్నారు. మండలంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ రెడ్డప్ప జడ్పిటిసి సుష్మ కీర్తి, సింగల్ బండ చైర్మన్ ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ అంజమ్మ, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి ఎంపీటీసీలు, సర్పంచులు రవికుమార్, కోఆప్షన్ నెంబర్ రహమతుల్లా పాల్గొన్నారు.



వికోటలో..

చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లి మండల పరిపాలన సముదాయంలో వైఎస్సార్ పెంచిన కానుక పెంచిన రూ.3వేలు పథకాన్ని పండుగ వాతావరణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, మండల వైసిపి అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేశారు.